# U-30-A

# సంగ్రహణాత్మక మదింపు - 1 (2018 - 2019)

## సాంఘికశాస్త్రం - పేపర్ - 2

## (తెలుగు మీడియం)

## పార్టు - ఎ & బి

తరగతి : 9 (గరిష్ఠ. మార్కులు : 40) సమయం: 2.45 ని॥

విద్యార్థులకు సూచనలు :

1. ప్రశ్నపత్రంలో (పార్ట్ ఎ , బి) రెండు విభాగాలుంటాయి.
2. పరీక్ష ప్రారంభంలోనే పార్ట్ - ఎ తో పాటు పార్ట్ - బి పేపరు కూడా ఇవ్వబడుతుంది.
3. ప్రశ్నపత్రము (పార్ట్ ఎ & బి) చదువుకోవడానికి 15ని.లు జవాబులు రాయడానికి 2.30 గం. సమయం ఉంటుంది.
4. పార్ట్-ఎ లోని ప్రశ్నలకు సమాధానాలు సమాధాన పత్రంలోనే రాయాలి. పార్ట్-బి లో ప్రశ్నలకు సమాధానాలు ప్రశ్నపత్రంలోనే రాయాలి.
5. పార్టు - ఎ లో మూడు సెక్షన్లు ఉంటాయి.
6. అన్ని ప్రశ్నలకు సమాధానం రాయాలి.
7. సమాధానం స్పష్టంగా రాయాలి.
8. సెక్షన్ - 3 లో అంతర్గత ఎంపిక ఉంటుంది!

మార్కులు : 30 పార్ట్ - ఎ సమయం : 2 గం॥

### సెక్షన్ - I

సూచనలు : 1. క్రింది అన్ని ప్రశ్నలకు సమాధానాలు వ్రాయండి.

2. ప్రతి ప్రశ్నకు 1 మార్కు. 4 × 1 = 4

1. ఇంగ్లండ్ విప్లవం ఎందువలన రక్తరహిత విప్లవంగా పిలువబడింది?
2. 1793 నుండి 1794 వరకు ఫ్రాన్స్‌లో భీతావహపాలనగా పిలవబడింది. కారణం రాయండి.

పట్టికను పరిశీలించి 3, 4 ప్రశ్నలకు సమాధానాలు రాయండి.

| | | |
|---|---|---|
| లివర్‌లు | - | ఫ్రాన్స్‌లో ద్రవ్య కొలమానం (కరెన్సీ). 1794 నుంచి నిలిపివేయబడినది. |
| మతాధిపతులు | - | చర్చిలో ప్రత్యేక విధులతో సంబంధం ఉన్న వ్యక్తుల బృందం. |
| టైద్ | - | చర్చి విధించిన పన్ను. దీని ప్రకారం వ్యవసాయ ఉత్పత్తిలో పదవ వంతు చర్చికి చెల్లించాలి. |
| టెయిలే | - | ప్రభుత్వానికి నేరుగా కట్టే పన్ను. |
| కులీనులు | - | ధనిక భూస్వాములు, రాజకుటుంబీకులు, పాలకవర్గం. |

[ Turn Over


3. చర్చికి విధించబడిన పన్ను ఎంతశాతంగా ఉండేది?
4. పై పట్టికలో 'పన్ను' కి సంబంధించిన పదాలేవి?

## సెక్షన్ – II

**సూచనలు : 1. క్రింది అన్ని ప్రశ్నలకు సమాధానాలు వ్రాయండి.**

**2. ప్రతి ప్రశ్నకు 2 మార్కులు.** $5 \times 2 = 10$

5. "18వ శతాబ్దంలో కొత్త సామాజిక బృందాలు ఏర్పడ్డాయి. వీటన్నిటిని కలిపి మధ్యతరగతిగా వ్యవహరించడం మొదలుపెట్టారు" – యూరప్‌లో మధ్యతరగతి ఆవిర్భావం గూర్చి వివరించండి.
6. "పారిశ్రామిక విప్లవం వలన బ్రిటిష్ సమాజంలోని అన్ని తరగతుల మహిళలూ ప్రభావితమయ్యారు" – వ్యాఖ్యానించండి.
7. "సామ్యవాదం అనే భావన ఎందుకు అభినందనీయము" మీ అభిప్రాయం వ్రాయండి.
8. 19వ శతాబ్ద ఆరంభంలో ఉదారవాదులు సమర్థించిన రాజకీయ, ఆర్థిక, సామాజిక అంశాలు ఏమిటి?
9. కింద ఇవ్వబడిన యూరప్ పటాన్ని పరిశీలించి దిగువ ప్రశ్నలకు సమాధానాలు రాయండి.




ఎ) కొలంబస్ తన ప్రయాణాన్ని ఏ దేశం నుంచి ప్రారంభించారు?

బి) భారతదేశానికి మొట్టమొదట సముద్ర మార్గాన్ని కనుగొన్న వారెవరు?

[ Contd... 3rd

## సెక్షన్ - III

సూచనలు : 1. అన్ని ప్రశ్నలకు సమాధానాలు వ్రాయండి.

2. ప్రతి ప్రశ్నకు 4 మార్కులు.

3. ప్రతి ప్రశ్నకు అంతర్గత వెసులుబాటు కలదు. **4 × 4 = 16**

10\. ఎ) "ముద్రణ, సాంకేతిక విజ్ఞానంపై పట్టు సాధించడం 16వ శతాబ్దపు మహావిప్లవం" అచ్చుయంత్రం కనుగొనుట మానవజీవితాలని ఎలా ప్రభావితం చేసింది?

(లేదా)


బి) 'మానవతా వాద సంస్కృతి అనగా చర్చి ఆధీనం నుండి బయటపడిన ఆధునిక మానవుని ఆలోచనలు' - మానవతావాద ఆలోచనలోని ముఖ్య అంశములేవి?

11\. ఎ) 'చక్రటీ రవాణా సౌకర్యాలు వేగవంతమైన పారిశ్రామికీకరణకు దారితీస్తాయి' ఈ వాక్యంపై మీ అభిప్రాయం వివరించండి.

(లేదా)

బి) ఫ్రెంచి మహిళలు ఏ హక్కుల కొరకు పోరాడారు? భారతదేశం నేపథ్యంలో మహిళలకు ఆ హక్కులన్నీ ఇవ్వబడినవా? విశ్లేషించండి.

12\. ఎ) ఇవ్వబడిన సమాచారం పరిశీలించి క్రింది ప్రశ్నలకు సమాధానములు వ్రాయండి.




(ఎ) మొదటి ఎస్టేట్‌లో ఎవరు ఉంటారు?

(బి) పై చార్టులో ఏ దేశ సమాచారం చూపబడింది?

[ Turn Over

(సి) మూడవ ఎస్టేట్‌లోని సంపన్న వర్గాలేవి?

(డి) పై వారిలో పన్ను చెల్లించే వర్గమేది?

(లేదా)

బి)

| | |
|---|---|
| 1797 - | ఇటలీపై నెపోలియన్ దాడి. నెపోలియన్ యుద్ధాలు ప్రారంభం. |
| 1814-1815- | నెపోలియన్ పరాజయం; వియన్నా శాంతి ఒప్పందం |
| 1821 - | గ్రీకుల స్వతంత్ర పోరాటం ఆరంభం. |
| 1848 - | యూరపులో విప్లవాలు; ఆర్థిక సమస్యలకి వ్యతిరేకంగా చేతివృత్తి కళాకారులు, పారిశ్రామిక కార్మికులు, రైతాంగ తిరుగుబాటు; రాజ్యాంగాన్ని, ప్రాతినిధ్య ప్రభుత్వాన్ని మధ్యతరగతి కోరసాగింది; ఇటాలియన్లు, జర్మన్లు, మగ్యార్లు, పోలిష్ ప్రజలు, చెక్ ప్రజలు వంటి వాళ్లు దేశీయ రాజ్యాలు కోరసాగారు. |
| 1859-1870- | ఇటలీ ఏకీకరణ |
| 1866-1871- | జర్మనీ ఏకీకరణ |
| 1905- | హబ్స్‌బర్గ్, ఒట్టోమన్ సామ్రాజ్యాలలో స్లావ్ జాతీయతావాదం బలం పుంజుకుంది. |

పై సమాచారాన్ని చదివి క్రింది ప్రశ్నలకు సమాధానాలు రాయండి.

(ఎ) వియన్నా సమావేశం ఏ సంవత్సరంలో జరిగింది?

(బి) 1848 విప్లవ కాలంలో ఫ్రాన్స్‌ని ఎవరు పరిపాలిస్తున్నారు?

(సి) ఇటలీ ఏకీకరణను పూర్తిచేసిన వారెవరు?

(డి) గ్రీకుల స్వాతంత్ర్యపోరాటం ఎప్పుడు అరంభమైంది?

13. ఈ క్రింది సంఘటనలు జరిగిన దేశాలను Part – Bలో మీకు ఇవ్వబడిన అవుట్‌లైన్ ప్రపంచ పటంలో గుర్తించండి.

ఎ) (1) పారిశ్రామిక విప్లవము ప్రారంభమైన దేశం

(2) పునరుజ్జీవము మొదలైన దేశం

(3) మార్టిన్ లూథర్ ఈ దేశంలోని కేథలిక్ చర్చిపై తిరుగుబాటు చేశాడు

(4) జెస్యూట్స్ ఈ దేశానికి చెందినవారు

లేదా

బి) (1) స్విట్జర్లాండ్

(2) రోమ్

(3) మధ్యధరా సముద్రం

(4) జపాన్

Regd.No. [ ] **U-30-B** Marks: [ ]

# సంగ్రహణాత్మక మదింపు - 1 (2018 - 2019)
## సాంఘికశాస్త్రం - పేపర్ - 2
## (తెలుగు మీడియం)
## పార్టు - బి

తరగతి : 9 (గరిష్ఠ. మార్కులు : 10) సమయం : 30 ని॥లు

| విద్యా ప్రమాణం | AS 1 16M | | | | | AS 2 4M | | AS 3 6 M | | | AS 4 4 M | AS 5 6 M | | AS 6 4 M | | మొత్తం 40 | [illegible] |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| ప్రశ్నల సంఖ్య | 1 | 2 | 5 | 10 | 16 bits | 6 | 8 | 3 | 4 | 12 | 11 | 9 | 13 | 7 | 15, 18 23, 32 | 33 | |
| పొందిన మార్కులు | | | | | | | | | | | | | | | | | |
| మొత్తం | | | | | | | | | | | | | | | | | |

విద్యార్థి పేరు : ........................................................ క్రమ సంఖ్య : ....................

విద్యార్థులకు సూచనలు :

1. ఇవ్వబడిన ప్రశ్నలకు తగిన సమాధానములు బ్రాకెట్లలో గుర్తించండి.
2. (పార్ట్-బి) కి సంబంధించిన సమాధానాలు ఈ ప్రశ్నపత్రం నందే రాసి (పార్ట్-ఎ) సమాధాన పత్రమునకు జతచేసి ఇవ్వవలెను.
3. ప్రతి ప్రశ్నకు ½ మార్కు. $20 \times ½ = 10$

14. అనేకమంది విద్యావంతులైన గ్రీకులు ఇటలీకి పారిపోవడానికి కారణం. ( )
    - ఎ) ఇటలీని ఆక్రమించుట కొరకు
    - బి) టర్కీ కాన్‌స్టాంటినోపుల్‌ని ఆక్రమించుట
    - సి) గ్రీకులకు ఇటలీ సాంప్రదాయాలు నచ్చక
    - డి) ఇటలీయే మొట్టమొదటి మానవతావాదాన్ని అనుసరించుట

15. 'ప్రార్థించే చేతులు' అన్న పేరుతో డ్యూరర్ వేసిన చిత్రం తెలియజేయునది ( )
    - ఎ) యదార్థవాదం
    - బి) విశ్వజనీనత
    - సి) 16వ శతాబ్దం నాటి ఇటలీ సంస్కృతి
    - డి) గ్రీకుల సంస్కృతి

16. 'లియోనార్డో డావిన్సీ' తన పేరును ఇలా సంతకం చేసేవారు ( )
    - ఎ) ప్రయోగాల శిష్యుడు
    - బి) ప్రయోగాల వ్యక్తి
    - సి) ప్రయోగాల గురువు
    - డి) ప్రయోగాల కార్మికుడు

17. ఇటలీలోని రెండు కీలకమైన స్వతంత్ర్య పట్టణ దేశాలు: ( )
    - ఎ) మాంటువా, పదువా
    - బి) వెనిస్, పదువా
    - సి) వెనిస్, ఫ్లోరెన్స్
    - డి) మాంటువా, వెనిస్

[ Turn Over

18. 'సాహిత్య అధ్యయనం వలన మహిళలకు ఎటువంటి లాభం, గౌరవం లభించక పోయినా ప్రతి మహిళా వీటిని తప్పక చదవాలి' అన్న మహిళ... ( )
ఎ) ఇసబెల్లా డి ఎస్టె బి) కాస్సాండ్ర ఫెడేల్
సి) మేరీ ఆంటోనెట్ డి) ఎలిజబెత్ రాణి

19. 1640 నుండి 1660 వరకు ఇంగ్లండ్‌లో కొనసాగిన సుదీర్ఘ పార్లమెంట్ ఉద్దేశ్యం ( )
ఎ) రాజు, అతని మంత్రుల నియంతృత్వాన్ని నియంత్రించుట
బి) విప్లవాన్ని ప్రోత్సహించుట
సి) విప్లవాన్ని నిరుత్సాహపరుచుట
డి) రాజుకి సర్వాధికారాలూ అప్పగించుట

20. 'ప్రాతినిధ్యం లేకుండా పన్ను చెల్లింపు లేదు' అనే నినాదాన్ని లేవనెత్తినవారు. ( )
ఎ) అమెరికాలోని ఇంగ్లాండు వలస ప్రాంతాలు
బి) ఇంగ్లాండులోని అమెరికా వలస ప్రాంతాలు
సి) ఫ్రాన్స్‌లోని 3వ ఎస్టేటు
డి) ఫ్రాన్స్‌లోని 1, 2 ఎస్టేటు

21. క్రింది వాటిని జతపరచండి ( )

| | |
|---|---|
| (1) ట్రూ ట్రీటీస్ ఆఫ్ గవర్నమెంట్ | (A) మాంటెస్క్యూ |
| (2) ద స్పిరిట్ ఆఫ్ లాస్ | (B) నికోలో మాకియవెల్లి |
| (3) దప్రిన్స్ | (C) జాన్ లాక్ |

ఎ) 1-B, 2-C, 3-A బి) 1-C, 2-A, 3-B
సి) 1-B, 2-A, 3-C డి) 1-A, 2-B, 3-C

22. ఫ్రాన్స్ పౌరసమూహంలో క్రియాశీలక పౌరులు అనగా... ( )
ఎ) ఓటుహక్కు కలవారు బి) ఓటుహక్కు లేనివారు
సి) తిరుగుబాటుదారులు డి) రాజకుటుంబీకులు

23. అనేక రాజకీయ ఉద్యమాలకు స్ఫూర్తిదాయకంగా నిలిచిన ఫ్రెంచి విప్లవ ఆదర్శాలు ( )
ఎ) స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం బి) స్వేచ్ఛ, న్యాయం
సి) న్యాయం, అహింస డి) సత్యము - సమన్యాయం

24. 'రాజ్యమంటే అందులోని ప్రజలే' అన్న కొత్త అర్థాన్నిచ్చిన విప్లవం ( )
ఎ) ఇంగ్లాండ్ విప్లవం బి) ఫ్రెంచి విప్లవం
సి) అమెరికా విప్లవం డి) బ్రెజిల్ విప్లవం

25. 'ఉదారవాద జాతీయ వాదం' కి సంబంధించి సరైన అంశము ( )
(1) వ్యక్తిగత ఆస్తిహక్కుకి ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వడం
(2) స్వేచ్ఛా మార్కెట్లను కోరుట
ఎ) 1 మాత్రమే బి) 2 మాత్రమే సి) 1, 2 సరైనవే డి) రెండూ సరికావు

[ Contd... 3rd

26. 1815లో నెపోలియన్ ఓటమి తర్వాత యూరప్ పునర్నిర్మాణం కొరకు జరిగిన సమావేశం ( )

ఎ) వెర్సైయిల్స్ సమావేశం బి) టెన్నిస్ కోర్ట్ శపథం
సి) వియన్నా సమావేశం డి) న్యూరెంబర్గ్ సమావేశం

27. 'ప్రజల రాజు' గా పిలువబడిన రాజు ( )

ఎ) ఛార్లెస్ – 1 బి) ఛార్లెస్ – 10 సి) లూయీ – 16 డి) లూయీ ఫిలిప్

28. 1848 తిరుగుబాటు కాలంలో ప్రజలకి ఉపాధి కావాలని పోరాడిన సామ్యవాది ( )

ఎ) కారల్ మార్క్స్ బి) ఫ్రెడరిక్ ఎంగెల్స్ సి) లూయీ బ్లాంక్ డి) థామస్ జెఫర్‌సన్

29. జర్మనీ ఏకీకరణ పూర్తయిన తర్వాత జర్మనీకి రాజుగా ప్రకటింపబడినవారు. ( )

ఎ) విలియం –1 బి) విలియం –10 సి) ఛార్లెస్ – 1 డి) ఛార్లెస్ – 10

30. క్రింద ఇవ్వబడిన వ్యక్తులను గుర్తించండి? ( )

| | |
|---|---|
| కొలంబస్ | టాలమీ |
| మాజిలాన్ | కోపర్నికస్ |
| వాస్కోడిగామా | గెలీలియో |

ఎ) నావికులు – శాస్త్రవేత్తలు బి) నావికులు – ప్రధానమంత్రులు
సి) రాజులు – శాస్త్రవేత్తలు డి) రాజులు – నావికులు

31. క్రింది వాటిని జతపరచండి ( )

(1) 1917 (A) భారత కమ్యూనిస్ట్ పార్టీ స్థాపన
(2) 1920 (B) ఇంగ్లాండ్ మహిళలకు ఓటుహక్కు
(3) 1918 (C) రష్యాలో బోల్షివిక్ విప్లవం

ఎ) 1-A, 2-B, 3-C బి) 1-C, 2-A, 3-B
సి) 1-C, 2-B, 3-A డి) 1-B, 2-A, 3-C

32. "కర్మాగారాలలో ఉత్పత్తిచేసే కార్మికులకు ఎటువంటి ఆస్తి లేదు కానీ ఉత్పత్తిలో వారే కీలకం" అని వ్యాఖ్యానించినవారు. ( )

ఎ) బాబెఫ్ బి) థామస్ మూర్
సి) ఎంగెల్స్, మార్క్స్ డి) సెయింట్ సైమన్

33. ఇంగ్లండ్‌లో మొక్కజొన్న చట్టాలకు మద్దతు ఇచ్చినవారు ( )

ఎ) పార్లమెంట్ సభ్యులు – ఉత్పత్తిదారులు బి) సైనికులు
సి) పేదప్రజలు డి) రాజకుటుంబీకులు

**U-30-B**

# DISTRICT COMMON EXAMINATION BOARD

Name ........................Section......... No. ........

